"నాకుకూడా ఆపని చేయటం మనస్కరించలేదు. మిమ్మల్ని సలహా తీసుకొని కాని- యికనన్నా గర్భం ఏర్పడకుండా వుండే సదుపాయం ఆపరేషన్ సూదులు"

"సూదులు మందులు వుపయోగంలేదు. ఆపరేషన్—అది ఆడవాళ్ళకు చాలా ప్రమాదం. మగవాళ్ళకు సులభమే గాని—నమ్మటానికి వీలు లేదు వెఫవడి ఆకాశ లేనిపోని మెన్టల్ వర్రీ"

"ఎందువల్ల అలా జరుగుతుంది"

"మీకే ఆపరేషన్ చేశామనుకోండి. అది ఫెయిల్ అవుతుందనికూడా అనుకుందాం అప్పుడు మీ భార్యకు గర్భం రావచ్చు. మీకు లేనిపోని అనుమానాలు—ఏమంటారు"

"అలా ఎందుకని ఫెయిల్ అవుతుంది"

"అన్నీ ఫెయిల్ కావు. కాని కొంత పెరసంట్ ఫెయిల్ గావటం స్వాభావికం ఆ పర్టికులర్ పెరసెంట్‌లోనే మీరొకరైతే—అందువల్ల యీ కృత్రిమమయిన వాటిలో బజారురకం దానికంటె—నిగ్రహం మంచిది. కాని అదికూడా సేఫ్ కాదు." మాధవరావు నిరుత్తరుడయ్యాడు.

"పరిస్థితులు అర్థంచేసుకొని ఎలాగో మొగవాడు నిగ్రహం పాటించినా——ఒక్కొక్కసారి యింట్లో ఆవిడకు గంగవెర్రులెత్తి మోహావేశంతో అవినీతిపనులకు పరుగెత్తవచ్చు—మీ విషయం కాదు. కీడెంచి మేలెంచమన్నారు."

డాక్టరు యింకేదో చెప్పడానికి వుపక్రమించేలోగా మాధవరావు సెలవుతీసుకొనే వుద్దేశంతో లేచి నమస్కారంచేసి భారమైన హృదయంలో వీధిలోకి వచ్చేశాడు.

కొన్ని నెలల తర్వాత ఒకనాటి సాయంత్రం మాధవరావు యింటికి చేరేటప్పటికి అతని అత్తగారు వచ్చివుంది ఆ రాత్రే అతని భార్యకు నొప్పులు కనబడినై. మరునాడు ఆఫీసుకు శెలవు బెట్టి మాధవరావు ధన సేకరణలో మునిగిపోయ్యాడు. నాలుగు నెలలనాడు విడిపించుకొన్న యింటిని మరలా తాకట్టు పెట్టి వంద రూపాయాలు తెచ్చాడు. భార్యను హాస్పిటల్‌లో చేర్చి-అత్తగారిని తోడుంచి వచ్చాడు. రాత్రికి పిల్లలకు పక్కలు వేసేపని అతనిపై బడింది. ఇంటియొక్క ఉత్తరవైపు కురుమాడియొక్క బిగువు శిథిలమై పెంకులకప్పు భారాన్ని మోయలేక విరిగిపోయింది. పైకప్పుకూడా ఆ బిగువునే అనుసరిస్తూ దోనెమాదిరివంగిపోయింది. ఆ అపాయాన్ని కనిపెట్టిన మాధవరావు పిల్లల పక్కలను వుత్తర వైపునుండి దక్షిణ వైపుకు మార్చాడు. అక్కడున్న పడక కుర్చీని మడచి దూలంపై భద్రపరచాడు. తన విశ్రాంతి కాలాన్ని పడకకుర్చీలో గడిపే అవకాశాన్ని త్యాగంచేస్తూ-ఇదొక్కటే గాదు, పిల్లలకోసం ముందు ముందు మాధవరావునుండి ఎన్ని త్యాగాలు కోరబడతవో!

---

స్కెచ్

# లాభసాటి దేశభక్తి

యం హీరాలాల్ రాయ్

పెద్ద సభచేశారు వూళ్ళో గొప్పవాళ్లు. ఆ సభలో, కొత్తకొత్తవాళ్లు దేశభక్తులుగా తమని ప్రదర్శించుకొన్నారు. ఆ బ్రహ్మాండమైన సభలో రాయలసీమ క్షామబాధితులకు సహాయపడడంకోసం విరివిగా చందాలు వసూలుచేసే కార్యక్రమంలో వున్నారు కొత్తవాళ్లు. వూరికి పరిచయంగల పాత కార్యకర్తల కంఠాలు నిశ్శబ్దంగానే ఉన్నాయి. కాని, ఈ కొత్త దేశభక్తులుమాత్రం క్షామ బాధితుల్నిగూర్చి తాము చూచివచ్చినట్టే చెబుతున్నారు. వినేవాళ్లు ఏమనుకుంటారంటే, ఈ కార్యకర్తలు అంత దూరానవున్న రాయలసీమకు వెళ్ళి, అక్కడి ప్రజల కడగండ్లన్ని చూచి, దయగలిగి తిరిగి వచ్చి, తమనుండి విరివిగా సహాయం పుచ్చుకొని అక్కడి ప్రజలకు సహాయం చేయడానికి మళ్ళీ వెడతారని. ఆ ధోరణిలో ఉపన్యాసాలు

"నాకుకూడా ఆపని చేయటం మనస్కరించలేదు. మిమ్మల్ని సలహా తీసుకొని కాని-యికనన్నా గర్భం ఏర్పడకుండా వుంటే సదుపాయం ఆపరేషన్ సూదులు"

"సూదులు మందులు వుపయోగంలేదు. ఆపరేషన్—అది ఆడవాళ్ళకు చాలా ప్రమాదం. మగవాళ్ళకు సులభమే గాని—నమ్మటానికి వీలులేదు ఫెయిలవడి ఆకాశ లేనిపోని మెంటల్ వొర్రీ"

"ఎందువల్ల ఆలా జరుగుతుంది"

"మీకే ఆపరేషన్ చేశామనుకోండి. అది ఫెయిల్ అవుతుందనికూడా అనుకుందాం అప్పుడు మీ భార్యకు గర్భం రావచ్చు. మీకు లేనిపోని అనుమానాలు—ఏమంటారు"

"ఆలా ఎందుకని ఫెయిల్ అవుతుంది"

"అన్నీ ఫెయిల్ కావు. కాని కొంత పెరసంట్ ఫెయిల్ గావటం స్వాభావికం ఆ పర్టికులర్ పెరసెంట్ లోనే మీరొకరైతే—అందువల్ల యీకృత్రిమమయిన వాటిలో బజారురకం దానికంటె—నిగ్రహంమంచిది. కాని అదికూడా సేఫ్ కాదు." మాధవరావు నిరుత్తరుడయ్యాడు.

"పరిస్థితులు అర్థంచేసుకొని ఏలాగో మొగవాడు నిగ్రహం పాటించినా——ఒక్కొక్కసారి యింట్లో ఆవిడకు గంగవెర్రులెత్తి మోహావేశంతో అవినీతిపనులకు పరుగెత్తవచ్చు—మీ విషయంకాదు. కీడెంచి మే లెంచమన్నారు."

డాక్టరు యింకేదో చెప్పడానికి వుపక్రమించే లోగా మాధవరావు సెలవుతీసుకొనే వుద్దేశంతో లేచి నమస్కారంచేసి భారమైన హృదయంలో వీధిలోకి వచ్చేశాడు.

కొన్ని నెలల తర్వాత ఒకనాటి సాయంత్రం మాధవరావు యింటికి చేరేటప్పటికి అతని అత్తగారు వచ్చివుంది ఆ రాత్రే అతని భార్యకు నొప్పులు కనబడినై మరునాడు ఆఫీసుకు సెలవుబెట్టి మాధవరావు ధన సేకరణలో మునిగిపొయ్యాడు. నాలుగు నెలలనాడు విడిపించుకొన్న యింటిని మరలా తాకట్టు పెట్టి వంద రూపాయాలు తెచ్చాడు. భార్యను హాస్పిటల్ లో చేర్చి-అత్తగారిని తోడుంచి వచ్చాడు. రాత్రికి పిల్లలకు పక్కలు వేసేపని అతనిపై బడింది. ఇంటియొక్క ఉత్తరవైపు కురుమాడి యొక్క బిగువు శిథిలమై పెంకులకప్పు భారాన్ని మోయలేక విరిగిపోయింది. పైకప్పుకూడా ఆ బిగువు నే అనుసరిస్తూ దోనెమాదిరివంగిపోయింది. ఆ అపాయాన్ని కనిపెట్టిన మాధవరావు పిల్లల పక్కలను వుత్తర వైపునుండి దక్షిణ వైపుకు మార్చాడు. అక్కడున్న పడక కుర్చీని మడచి దూలంపై భద్రపరచాడు. తన విశ్రాంతి కాలాన్ని పడకకుర్చీలో గడిపే అవకాశాన్ని త్యాగంచేస్తూ-ఇదొక్కటే గాదు, పిల్లలకోసం ముందు ముందు మాధవరావునుండి ఎన్ని త్యాగాలు కోరబడతవో!

---

స్కెచ్

# లాభసాటి దేశభక్తి

యం హీరాలాల్ రాయ్

పెద్ద సభచేశారు వూళ్ళో గొప్పవాళ్లు. ఆ సభలో, కొత్తకొత్తవాళ్లు దేశభక్తులుగా తమని ప్రదర్శించుకొన్నారు. ఆ బ్రహ్మాండమైన సభలో రాయలసీమ క్షామబాధితులకు సహాయపడడంకోసం విరివిగా చందాలు వసూలుచేసే కార్యక్రమంలో వున్నారు. కొత్తవాళ్లు వూరికి పరిచయంగల పాత కార్యకర్తల కంఠాలు నిశ్శబ్దంగానే ఉన్నాయి కాని, ఈ కొత్త దేశభక్తులుమాత్రం క్షామ బాధితుల్నిగూర్చి తాము చూచివచ్చినట్లే చెబుతున్నారు. వినేవాళ్లు ఏమనుకుంటారంటే, ఈ కార్యకర్తలు అంత దూరానవున్న రాయలసీమకు వెళ్ళి అక్కడి ప్రజల కడగండ్లన్ని చూచి, దయగలిగి తిరిగి వచ్చి, తమనుండి విరివిగా సహాయం పుచ్చుకుని అక్కడి ప్రజలకు సహాయం చేయడానికి మళ్ళీ వెడతారని. ఆ ధోరణిలో ఉపన్యాసాలు